# బెసోరు వద్ద సైనికుడు
# బహుమానం పొందిన చిన్న సేవ
## (30:21-25)

రెండవ ప్రపంచ యుద్ధపు అతి చీకటి కాలంలో, "స్వదేశపు - యుద్ధ భూమి" అని ఒకడు తరచుగా వింటుండేవాడు. ఆ కాలంలో ప్రసిద్ధుడైన ఒక నాయకుడు ఆ సందేశాన్ని సంగ్రహంగా క్లుప్తీకరించాడు: "ఎవరు స్థిరంగా వేచియుంటారో వారు అందచేస్తారు కూడా." దాని అర్థం స్పష్టంగా ఉంది. నీవు ఏమి చేస్తున్నా, అది ఎంత చిన్నదైనా సరే, అది యుద్ధ ప్రయాసలో సహాయంగా ఉంటుంది. అమెరికా వారందరు కలిసి "దేశం పక్షంగా" సముద్రాలలోనేమి భూమిమీదనేమి పోరాడుతున్నారు.

ఆలాటి ఏకగ్రీవమైన సేవ 30:21-25లో కన్పిస్తుంది. కాలి సర్వనాశనం అయిన దానిలో మిగిలినదేదైనా ఉంటే దాన్ని కనుగొనడానికి దావీదును అతని ఆరువేలమంది సైనికులును సిక్లగునకు తిరిగి వచ్చారు. వారి గృహాలు లోలోపల మండుతున్న బూడిదెగాను, వారి కుటుంబాలు చెరగొని పోబడినవిగాను, వారి ఆస్తులు దొంగిలింప బడినవిగాను వారు తెలుసుకున్నారు. యుద్ధ వినాశనం వల్ల కఠిన అనుభవాలు కలిగిన వారు దుఃఖ సాగరంలో మునిగిపోయారు (30:4). దేవుని వద్ద విచారణ చేసిన పిమ్మట, అట్టి దండయాత్రకు బాధ్యులైన అమాలేకీయులను దావీదు తరుముకుని వెళ్లాడు. అతని సైనికులు అలసియున్నారు. దానికి ఉద్వేగం తోడయింది, అనవసర సామాగ్రితో పాటు రెండువందల మందిని బెసోరులో విడిచిపెట్టాడు. మిగిలిన నాలుగు వందల మంది ఆటంక దారులను పట్టుకుని కోల్పోయిన వాటిని తిరిగి తెచ్చుకున్నారు. వారు బెసోరుకు తిరిగి రాగా, కొల్ల గొట్టిన సొమ్ములో "సామాగ్రిని కాచుకొనియున్న" వారికి ఏ పాలు లేదని ఆ నాలుగు వందల మంది వాదించారు. వారి చింతా కరమైన స్వభావం 30:22-24లోని మాటలకు కారణమయ్యింది.

సర్వశక్తుడగు దేవుని సేవించడంలో యిక్కడ మనం ఒక ఘనమైన సూత్రాన్ని కనుగొంటాం. ఆ నాలుగు వందల మంది మాటలలో సేవ అనేది వ్యతిరేకపు దృష్టిలో గణించబడింది. అల్పుడైన మనుష్యుడు పరిచర్య లేక సేవ అనేదాన్ని ఏలా చూస్తాడో, మహోన్నతుడగు దేవుడు దానిని ఎలా పరిగణిస్తాడో అనే దానిని గూర్చి అంతర్భావాన్ని మనం గమనిస్తాం.

### సూత్రం ప్రతిపాదింపబడింది

ఆ నాలుగు వందల మంది సైనికుల మాట దావీదు వినగానే అతడు దోషాన్ని దిద్దాడు. దావీదు పడిన ప్రయాసలో అందరూ కలసి ఉన్నట్టే లెక్క. ఒకరు ఒక దాన్ని

చేస్తే, మరొకరు వేరొక దాన్ని చేసారు. జనులు యుద్ధానికి వెళ్లినా సామాగ్రిని కాపాడుతూ ఉన్నా, దావీదుకు మాత్రం వాళ్ళు అవసరమైన పనిని చేస్తున్నట్టే!

ఎవరు ఏ పనిని చేస్తున్నా, అది ఎంత "చిన్నదైనా," దేవుని అక్కర ప్రతివానిపట్ల ఉంటుందనే ఈ సూత్రాన్ని పలు లేఖన భాగాలలో కనుగొంటాం! జెకర్యా 4:10లో మట్టపు గుండుతో, దేవాలయ నిర్మాణ కార్యక్రమం ఆరంభించబడవలసియుండింది. గోడను మట్టపు గుండుతో కొల చూచే చిన్న పనిని చేసేవారిపట్ల కూడ దేవుడు సంతోషిస్తున్నాడు. మార్కు 14:8లో మరియ క్రీస్తు ప్రభువుకు అత్తరు పూసినప్పుడు, ఆమె తాను చేయగల పని మాత్రమే చేసింది. ఆ కార్యాన్ని కొందరు వ్యర్థమైందిగా చూచారు, కాని ప్రభువు దాన్ని అలా చూడలేదు! యోహాను 6:9లో అంద్రెయకు అల్పమైనదిగా తోచిన ఒక చిన్న భోజనం మహా గొప్ప ఉద్దేశం కొరకు క్రీస్తుచే వినియోగించబడింది. బహు అల్పమయ్యిందిగాను, బహు హీనమయ్యిందిగాను తరచుగా ఎంచి తృణీకరింపబడినవాటినే ప్రభువు ఉపయోగించుకొనడం జరిగింది (మత్తయి 10:42). దేవునికి పరిచర్యలన్నియు ప్రాముఖ్యమైనవే (జెకర్యా 4:66).

## అభ్యసింపబడిన సూత్రం

రెండు వందల మంది అవసరంలేని సామాగ్రిని కాపాడడానికి విడువబడ్డారు. అమాలేకీయులను పట్టుకునేలా వేగంగా కదలడానికి అది దావీదుకు సహాయపడింది. ఆ రెండువందల మంది తిరిగి వచ్చిన పిమ్మట దావీదు బెసోరులో ఉన్న ఆ రెండు వందల మందికి శుభాకాంక్షలందించాడు. అతని అభినందనలో ఈ క్రింది విషయాలను మనం కనుగొనవచ్చు:

**మనమందరం సమానమైన సేవకులం, మరియు మనలో ప్రతి ఒక్కనికి తగిన పని ఉంది.** ఈ సైనికులు నిలిచియుండి సామాగ్రిని కాపాడవలసిందిగా ఆదేశాన్ని పొందారు. వారి పని ప్రాముఖ్యమైనదే. అనేకులు ఈ పాఠాన్ని చూడరు. ఎందుకంటె, వాటి "ప్రాముఖ్యతను" బట్టి మనం సేవలను వర్గీకరించి శ్రేణీకరించడానికి అలవాటు పడ్డాం.

ఈలాటి ప్రవర్తన కొరింథులో దుఃఖకరమైన ఫలితాలను కలిగించింది. ఈ దోషాన్ని వ్యతిరేకంగా మూడు బలమైన కారణాలను పౌలు తన పత్రికలో నొక్కి చెప్పాడు (1 కొరింథీ. 12:12-28). మొదటిది, ప్రతి సభ్యుడు వ్యత్యాసమైనవాడే అయినా, సమానుడే (1 కొరింథీ. 12:15). రెండవది, ప్రతి సభ్యుడు రెండవ వానితో అతుకబడియున్నాడు (1 కొరింథీ. 12:26; కొలస్సీ. 2:2). మూడవది, "అత్యంత సాధారణమైనవాడు" చాలా అవసరమైనవాడు (1 కొరింథీ. 12:22-24).

ఒకప్పుడు, జంతువుల సమూహం ఒక పాఠశాలను ఆరంభించడం ద్వారా తమ సంక్షేమాన్ని వృద్ధి చేసికోవాలని తీర్మానించుకున్నాయట. ఆ స్కూలులో – ఈదడం, పరుగెత్తడం, (చెట్లు) ఎక్కడం, ఎగరడం వంటివాటిని చేర్చాయట. ఈత ఈదడంలో చాలా సమర్థత కలిగిన బాతు తక్కిన రంగాల్లో వెనకబడింది. గనుక దాని ఈతకు నష్టం కలిగించే – ఎక్కడం, పరుగెత్తడం, ఎగరడంలో ప్రావీణ్యత సంపాదించబోయింది. శ్రేష్ఠంగా

పరుగెత్తగల కుందేలు మిగిలిన తరగతుల్లో ఎక్కువ కాలం గడిపి తన వేగాన్ని ఎక్కువగా కోల్పోయింది. ఎక్కడంలో "ఎ" గ్రేడులో ఉండే ఉడుత ఈదడం ఎగరడం నేర్పించే ఉపదేశకులతో ఎక్కువ కాలం గడిపి "సి" గ్రేడుకు పడిపోయింది. గ్రద్దకు తరుశిఖరాల నెగరడం సహజ శిక్షణే అయినా, అది ఎత్తుకు ఎక్కడం ఎలాగో నేర్చుకోవాలని చెప్పాయి. ఈ విషయం సరిగ్గా ఈ నాటి సంఘాలలో జరిగే భాధకరమైన వృత్తాంతాలను తెలుపుతుంది. ప్రతి ఒక్కరికీ ఒక ప్రత్యేకమైన వరం ఉంది (రోమా 12:6). కాని వాళ్ళందరూ తమకు "సాధ్యంకాని" విషయాలను చేయాలనుకుంటారు. అలా చేసి ప్రత్యేకమైన గుర్తింపు పొందాలనుకుంటారు. ఇలాంటి తత్వం తప్పని చెప్తూ బెసోర్ వర్తమానం తెలుపుతుంది. ఎందుకంటే ఎవరికి వాళ్ళు ప్రత్యేకమైన వాళ్ళే అయిన అందరూ సమానులే!

**దేవుని ఏర్పాట్లను నెరవేర్చడానికి సంఘములో నానా విధములైన పరిచర్యలు అవసరమై ఉంటాయి.** నీవు యుద్ధ భూమిలో లేవు గనుక బెసోరు వద్ద కూర్చుండడం వ్యర్థమని విచారించ నక్కర లేదు! ఇతరులు చేయగలిగింది నీవు చేయలేవని విచారించడం వ్యర్థం. దేవుని సైన్యంలో సిపాయిగా, మన పని ఏమై ఉండాలో ప్రసంగం 9:10లో సంక్షిప్తం చేయబడింది. మనం ఒక్కొక్కరం ఏమి చేయగలమో దాన్నే మనం చేయ బాధ్యత కలిగియున్నాం! అనామకుడైన కవి రాసిన ఈ క్రింది పద్యం వెక్తిగత బాధ్యతతోకూడిన పనులను గూర్చి తెలుపుతుంది:

**సూర్యాస్తమయం**

నీవు ఈ దినాన్ని వ్యర్థం చేశావా లేక ఉపయోగించావా?
అది ప్రయోజనకరంగానా లేక తక్కువగా గడుపబడిందా?
కొంత సూర్య రశ్మిని విడిచిపెట్టడానికి ప్రయత్నించావా,
లేక అసంతృప్తితో కూడిన మచ్చనా?

నిదురలో నీవు నీ కనులు మూయగా
దేవుడు యిలా అంటాడని నీవు యోచించుదువా,
నీవు మరొక దినాన్ని సంపాదించుకొన్నావు
నీవు ఈ దినం చేసిన పనివలన?

**బాహాటంగా కనిపించని, నిరాటంకమైన సేవ దేవునికి ముఖ్యమైనది.** "దృశ్యమైన స్థలాలలో" పరిచర్య చేయగల తలాంతు లేనివారు, దేవుని రాజ్యమునకు ప్రాముఖ్యమైన కన్పించని సేవలు నెమ్మదిగా జరిగించుతూ ఎక్కువ ఉపకారం చేయగలరు. సువార్తికుడును పెద్దలును ముందు నిలిచియుంటారు, కాని దైవభక్తిగల తల్లులు, గౌరవనీయులైన తండ్రులు, నెమ్మదిగాను జ్ఞానంగాను ఉండే పరిశుద్ధులు, తమ కాసులను వేసే విధవరాండ్రులు, వారికొరకు (సువార్తికులు, పెద్దల కొరకు) గంటల తరబడి ప్రార్థనలో తపించే వారు ఎక్కడ ఉంటారు? అనేకులు "బెసోరు వద్ద కూర్చుండి" నెమ్మదిగా సేవ చేస్తున్నందున సంఘము ఎత్తుగా నిలువగలుగుతుంది! (ప్రసంగి 9:10).

**ఫలితంగా, మన సేవ శాశ్వతంగా గుర్తింపును పొందుతుంది.** బెసోరుకు దావీదు

తిరిగి వచ్చినప్పుడు, సామాగ్రి వద్ద నిలిచిన వారికి శుభమని చెప్పాడు (30:21). ఈ వందన వచనం గౌరవాన్ని వారిపట్ల తనకున్న దయతో కూడిన అక్కరను సూచిస్తుంది. ఇలా చేయడంలో అతడు మోషేను (సంఖ్యా. 31:27), యెహోషువను అనుసరించాడు (యెహోషువ 22:8). దావీదు యొక్క గుర్తింపు ఎంత గొప్పదైయుందో అంతకంటె ఎక్కువైన గుర్తింపు క్రీస్తు ప్రభువుని సేవించేవారికొరకు వేచియుంది (మత్తయి 10:2; 25:35, 36). ఆ కడపటి దినాన అట్టి మధురమైన గుర్తింపును ప్రభువు నోట వినడం ఎంత ఆశ్చర్యంగా ఉంటుందో! (మార్కు 14:8). బెసోరు వద్ద వేచియున్నవారి మాదిరిని అనుసరించినవారికి అలాటిది భద్రపరచబడింది.

## సూత్రం సవాలుకు నిలిచింది

ఈ సూత్రం ఎంత గొప్పదైయుందో, దాని అభ్యాసం అంత తరచుగా నిలిచిపోయే భయంకరమైన సవాలు దానియెదుట నిలిచియుంది. “తృణీకరింపబడెను” అనే మాటతో జెకర్యా 4:10బిలో ఈ సవాలు బయలుపరచబడియుంది. “తృణీకరింపబడడం” అంటే, ద్వేష భావంతో, ప్రాముఖ్యత లేని విషయంగా అలక్ష్యం చేయడం, లేక దానికి తక్కువ ప్రాముఖ్యత ఆరోపించడం అని అర్థం. ఇది 30:22లో జరిగింది. సామాగ్రి వద్ద కూర్చుండిన జనులు హీనంగా చూడబడ్డారు. గర్వం, స్వార్థపరత్వం, విషయ పరిజ్ఞానం లేమి అనేవన్నీ జతకూడి ఈ సూత్రపు ఘనమైన సేవను అణచివేస్తాయి. విషాదకరంగా నేడును అది సంభవించుతునే ఉంటుంది.

విశాలమైన రెండు పరిధులలో ఈ సూత్రపు సేవ సవాలు చేయబడి తరచుగా ఓటమిని చవి చూడడం జరుగుతుంది. “సామాగ్రి వద్ద కూర్చున్నవారిని” తరచుగా నిరాశపరచడం, మొదటిగా అపార్థంవలననే (మత్తయి 18:6). పనులు ఏవైనా సరే, సేవ చేసేవారందరు దేవుని సేవిస్తున్నారని మనం గ్రహించాలి! జరిగే పనులన్నిటి విషయంలో కృతజ్ఞత కలిగి ఉండేలా ఈ గ్రహింపు మనకు సామర్థ్యం కలిగిస్తుంది!

రెండవది, “సామాగ్రి వద్ద కూర్చున్నవారిని” గూర్చిన స్పృహ లేకపోవడం తరచుగా కనబడుతుంది (30:22). యుద్ధంనుండి తిరిగి వచ్చినవారు సామాగ్రి వద్ద కూర్చుండినవారి పట్ల ఎలా వ్యవహరించారో గమనించు. వారు దుఃఖించారు, కాఠిన్యం చూపారు, అపవిత్రంగా ఎంచారు. వారు సణిగారు, తమ తోటివారిని క్రూరంగాను తాము అధికులమన్నట్టుగాను చూచారు! ఇది దావీదుకు వ్యతిరేకంగా ఉంది. దావీదు వారికి వందన వచనం చెప్పాడు వారిపట్ల దయను కనుపరచాడు (30:21).

## ముగింపు

క్రీస్తు సంఘంగా సేవ చేయడానికి మనమందరం నియమించబడ్డాం. దాన్ననుసరించి మనం చేయగలిగిందేదో దాన్ని మనం చేయవలసియుంటుంది (1 తిమోతి 1:12; లూకా 12:42, 43, 47, 48; మార్కు 14:8).

ప్రభువు సంఘంలో నీవు ఏ విధమైన పని చేస్తున్నావో ఆలోచించు. నీవు

చేయగలిగింది ఏదైనా సరే, ఆరాధనా కూడికలకు భయభక్తులు, క్షేమాభివృద్ధిని కలిగించే వాతావరణం ఉండేలా పని చేయి. తరచుగా "చిన్న విషయములే" ఆరాధన సమయమును గూర్చి దర్శించిన వారి మనసుల్లో అనుభూతులు మెదిలేలా చేస్తాయి. క్రీస్తు నీలో నిలిచియున్నట్టు కొల్పోయిన వారికి కనుపరచడానికి నీవు చేయగలిగిందంతా చేయ్. తరువాత మార్పు జరగడానికిగాను మార్గం సరాళం చేయడానికి తరచుగా "చిన్న విషయాలే" పని చేస్తాయి. అస్థిరంగా ఉండే హృదయాలలో భక్తిని ఆసక్తిని రేకెత్తించడానికి దయతోను, జ్ఞానంతోను జరిగించే "చిన్న పనులే" కార్యసాధకాలౌతాయి.

బెసోరులోని సైనికులు సేవను గూర్చి మనకు బహు ప్రాముఖ్యమైన పాఠాన్ని నేర్పించారు. తగిన సేవకు కలిగే ఫలితం బహు దొడ్డది, ఎందుకంటే – వారందరు "ఒకే విధంగా పంచుకొన్నారు." నీవు ఏమి చేయగలవో దానిని చేస్తూ, ఏ "చిన్న కార్యాలను" యితరులు చేయగలుగుతున్నారో, దీవెనకరమైన వారి ప్రయాసల్లో వారు కొనసాగునట్లు వారిని ప్రోత్సహించు.

బెసోరు విజయ స్వభావాన్ని పోలి అబ్రాహాం లింకన్‌లో జరిగిన ఒక సంఘటనను బ్రూస్ బెర్టన్ చెప్పాడు. అబ్రహాం లింకన్ ఒక రహస్య సమాచారానికి గాను మెక్ క్లెల్లన్ అనే సైన్యాధిపతి కొరకు చూస్తున్నాడు. ప్రసిడెంటును క్యాబినెట్ సభ్యులును కూడినప్పుడు మెక్‌క్లెల్లన్ రాలేదు. గనుక లింకన్ ఒక గంటసేపు వేచియున్నాడు. చివరకు సైన్యాధిపతి తిరిగి వచ్చాడు. లింకన్‌కు వందన వచనం చెప్పడానికి బదులు, అతడు నేరుగా మేడమీదికి ఎక్కిపోయి పడకమీదికి వెళ్లాడు. తాను ప్రసిడెంటును చూడలేనంతగా అలసియున్నానని వివరించడానికి ఒక సేవకుని అతడు లింకన్ వద్దకు పంపాడు. లింకన్ యొక్క సహచరుడు ఆ వర్తమానంతో మండిపడ్డాడు. లింకనైతే తన చేతిని నెమ్మదిగా అతని భుజంమీద వేసి యిలా అన్నాడు: "దాన్ని అంత కష్టంగా తీసికోవద్దు. అది మనకు విజయం చేకూర్చగలిగినట్టయితే, నేనే మెక్ క్లెల్లన్ యొక్క గుర్రాన్ని పట్టుకుంటా!"